క్లుప్తంగా

'సీఎం నిర్ణయాలు తెలంగాణ అస్తిత్వానికే ప్రమాదం'

హుజూర్‌నగర్‌రూరల్ : సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాలు తెలంగాణ అస్తిత్వానికే ప్రమాదమని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అంజలిపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహానికి రూపు రేఖలు దిద్ది ప్రజల ఆత్మ గౌరవం, సంస్కృతిని ప్రతిబింబించేలా ఆవిష్కరిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పేదరాలిగా చిత్రికరించి ఆవిష్కరించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆయన వెంట పలువురు ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

మహిళకు రక్తదానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భద్రమ్మకు రెండు యూనిట్ల రక్తం అత్యవసరం కావడంతో వారు జనచైతన్య ట్రస్ట్ వారిని సంప్రదించారు. స్పందించిన ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి సోమవారం రక్తదాత జక్కుల శివతో మాట్లాడి రక్తదానం చేయించారు. దీంతో వారిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

నడిగూడెం : వైద్యశాఖ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్.హరినాథ్ కోరారు. సోమవారం స్థానిక పల్లె దవాఖానాలో ఏసీఎఫ్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రోగులకు తెమడ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఆశ కార్యకర్తలు సైదమ్మ, లక్ష్మి, సునీత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది నర్సింహారావుకు నివాళి



నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

కోదాడరూరల్ : సీనియర్ న్యాయవాదిగా ఉంటూ జూనియర్లకు వృత్తిలో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి కేఎల్ నర్సింహారావు అని పలువురు న్యాయవాదులు అన్నారు. సోమవారం స్థానిక కోర్టులో సీనియర్‌న్యాయవాది నర్సింహారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు సీహెచ్.రాంరెడ్డి, గట్ల నర్సింహారావు, సాధు శరత్‌బాబు, తమ్మినేని హనుమంతరావు, రంగారావు, ఆర్.రామకృష్ణా, ఏపీపీ సిలివేరు వెంకటేశ్వర్లు, ఉయ్యాల నర్సయ్య తదితరులు ఉన్నారు.

పని ఒత్తిడి తగ్గించాలని ఎంపీడీఓకు వినతి



చిలుకూరు ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

చిలుకూరు: పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ జగదీష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో చాలా సమస్యలు ఉన్నాయని, వాటిని సర్వే చేయడం చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే యాప్ బాధ్యతల నుంచి తమను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు అజ్మతుల్లా, ఉపాధ్యక్షుడు షర్ఫుద్దీన్, మీడియా కన్వీనర్ బెల్లంకొండ రాము, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు పూల శ్రీను, రెడ్డిమల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



విజేతలతో గుండు రామాంజీగౌడ్, ఉపాధ్యాయులు

గరిడేపల్లి : క్రీడలతో మానసి ఉల్లాసం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజీగౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాయినిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

రైతు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ప్రజాపాలన విజయోత్సవాల ముగింపులో నాయకులు



కోదాడ రూరల్ : ప్రజాపాలన విజయోత్సవాల్లో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తదితరులు



గరిడేపల్లి: మాట్లాడుతున్న గడ్డిపల్లి రైతు సహకార సంఘం అధ్యక్షుడు ఘంటా సుధాకర్‌రెడ్డి

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీతోనే రైతు సంక్షేమం సాధ్యమవుతుందని కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు. సంక్రాంతిలోపే రైతు భరోసా కూడా వేస్తామని ఆశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారన్నారు.కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ పద్మజా, డైరెక్టర్‌లు బుడిగం నరేష్, ప్రభాకర్‌రావు, పార్వతి, గోబ్రా నాయక్, సీతరామయ్య, కమతం వెంకటయ్య, వెంకటేశ్వర్లు, సీఈఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

గరిడేపల్లి : రైతాంగానికి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని గడ్డిపల్లి రైతు సహకార సంఘం అధ్యక్షుడు ఘంటా సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘం ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తున్నామని తెలిపారు. ఎరువులు అందుబాటులో ఉంచడమే కాక తక్కువ ధరకు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సహకారంతో సంఘం పరిధిలోని రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామని వివరించారు. అనంతరం రైతు సహకార సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘంటా గోపాల్‌రెడ్డికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు శానం వీరభద్రయ్య, డైరెక్టర్లు దొంగరి భద్రయ్య, బచ్చు కృష్ణయ్య, సంఘం సీఈఓ సైదయ్య పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో రుణమాఫీ వర్తింపజేయాలి

మునగాల: అర్హులైన రైతాంగానికి పూర్తిస్థాయిలో రుణమాఫీ వర్తింపజేయాలని మండలంలోని కొక్కిరేణి పీఏసీఎస్ చైర్మన్ చందా చంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ సంఘం పరిధిలో రైతాంగానికి సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం పాలకవర్గం తిమ్మారెడ్డి చెన్నారెడ్డి, తిమ్మారెడ్డి వీరరాఘవరెడ్డి, పచ్చిపాల శ్రీను, సంఘం ఇన్‌చార్జి సీఈఓ గల్లా సుధాకర్, సిబ్బంది చందా ప్రవీణ్ పాల్గొన్నారు.

మునగాలలో...

మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా సంఘం చైర్మన్ కందిబండ సత్యనారాయణ మాట్లాడారు. సంఘం పరిధిలో సుమారు 80మంది రైతులకు రూ.1.30కోట్ల రుణమాఫీ అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గం చెన్నారెడ్డి, లిఫ్ట్ వెంకటరెడ్డి, దేవినేని వీరభద్రం, వి.మట్టారెడ్డి, కాసర్ల సక్కుబాయమ్మ, సంఘం సీఈఓ బసవయ్య పాల్గొన్నారు.

పోటీ పరీక్షలతో సృజనాత్మకత పెంపొందుతుంది



కోదాడ రూరల్ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడరూరల్ : పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని ఎంఈఓ సలీంషరీఫ్ అన్నారు. సోమవారం పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బయోసైన్స్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. ఇలాంటి పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని నైపుణ్యత సామార్థ్యాలను పెంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా బయోసైన్స్ ఫోరం అధ్యక్షుడు దేవరాజు, జెడ్పీ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీ పరీక్షలు

నడిగూడెం : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ బయోసైన్స్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు బయోసైన్స్‌పై నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం విజేతలకు ఆయన బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్, బిఎల్‌ఎస్ చారి, జి.రాందాసు, సత్యనారాయణరెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు మౌనిక, త్రిష ఆంగ్ల మాధ్యమంలో మొదటి బహుమతి కైవసం చేసుకున్నారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

చిలుకూరులో..

చిలుకూరు: సైన్స్ ట్యాలెంట్ టెస్టులతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయవచ్చునని ఎంఈఓ గురవయ్య అన్నారు. సోమవారం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయిలో జీవశాస్త్రం సజెక్టుపై మండల స్థాయి టాలెంట్ టెస్టును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, జీవశాస్త్రం సజెక్టు ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు ఆర్. అప్పిరెడ్డి, జీవ శాస్త్రం సీనియర్ ఉపాధ్యాయులు కైలాసం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు జీవశాస్త్ర ప్రతిభా పోటీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, హెచ్‌ఎం మధు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శౌరీ, జానకిరాములు, విజయ్‌కుమార్, రామానుజన్, సైదయ్య, కవిత, రంగారెడ్డి, గోవిందరాజు, యాదగిరి తదితరులున్నారు.

'మంత్రిని విమర్శించే అర్హత బీఆర్‌ఎస్ నేతలకు లేదు'

నడిగూడెం : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్‌ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుతో మాట్లాడారు. ఏడాది కాలంలోనే కోదాడ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే పద్మావతి రూ.700 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలో దోపిడీ చేస్తూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అనవసర ఆరోపణలు చేస్తే సహించమన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేసే వరకు ఉద్యమిస్తాం

- స్పష్టం చేసిన మాజీ సర్పంచ్‌లు
- అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసుల ముందస్తు అరెస్ట్



నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

నేరేడుచర్ల : రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేసేంత వరకు ఉద్యమం ఆగదని మాజీ సర్పంచుల ఫోరం జిల్లా నేత పల్లెపంగ నాగరాజు స్పష్టం చేశారు. సోమవారం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకతుపై విడుదల చేశారు. అరెస్ట్ అయినా వారిలో మాజీ సర్పంచులు హుస్సేన్, సైదులు, అనంతరెడ్డి, మధు, నగేష్ తదితరులున్నారు.

హుజూర్‌నగర్ : అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి హైదరాబాద్ వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులను సోమవారం హుజూర్‌నగర్‌లో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు తెలిపారు.

హుజూర్‌నగర్‌రూరల్ : పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆయా గ్రామాల మాజీ సర్పంచులను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకులు ముక్కలపల్లి రాంబాబు, షేక్ అలీపాషా, కీతధనమూర్తి, ఉన్నారు.

మునగాలలో..

మునగాల: పెండింగ్ బిల్లులను విడుదల చేయాలనే డిమాండ్‌తో మాజీ సర్పంచ్‌లు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం మండలంలోని బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అరెస్టయిన వారిలో మండలంలోని బరాఖత్‌గూడెం, విజయరాఘవపురం, కోదండరామాపురం, కొక్కిరేణి, నర్సింహులగూడెం, తాడువాయి గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఉన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ కల్లు శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు: అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మోతె : డిమాండ్ల సాధనకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు పానుగోటి నర్సింహారావు, శ్యామలేటి కోటేష్, గుగులోతు శంకర్, నూకల శ్రీనివాసరెడ్డి, భూక్య గాంధీ, భూక్యో బూబా మల్సూర్, బానోతు ఝాన్సీ బాబు, సంద్ర పద్మ, వాసంశెట్టి రమేష్ ఉన్నారు.

ప్రమాదకరంగా ఎండిన వృక్షాలు



కోదాడ-మేళ్లచెర్వు రహదారిపై గుడిబండ, తొగర్రాయి శివారులో పలు చోట్ల వృక్షాలు ఎండి ప్రమాదకరంగా ఉన్నాయి. రహదారి పక్కనే ఉన్న వాటిని తొలగించకపోవడంతో ఆ కొమ్మలు విరిగి మీదపడే ప్రమాదం ఉంది. గుడిబండ శివారులో ఉన్న ఓ చెట్టు కొమ్మలు ఇప్పటికే విరిగి కిందపడుతున్నాయి. ఆ సమయంలో ఎవరు రాకపోవడంతో ప్రమాదం జరగలేదు. ఎండిన వృక్షాలు గాలిదుమారాలకు విగిరి ప్రమాదాలు చోటుచేసుకోక ముందే సంబంధిత అధికారులు వాటిని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. – కోదాడరూరల్

రహదారులకు మరమ్మతులు చేపట్టాలని ఆందోళన

హుజూర్‌నగర్‌రూరల్ : రహదారులపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని లక్కవరం నుంచి శ్రీనివాసపురం వెళ్లే రహదారిపై ఆ పార్టీ నాయకులతో కలిసి ఆందోళన నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సమ్మ, సైదమ్మ, సైదులు, గోపరాజు, కృష్ణారావు, శ్రీనివాస్, పలువురు రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎం కప్ క్రీడలు



చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీఓ, తహసీల్దార్

చిలుకూరు: మండల కేంద్రంలోని చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు మండల స్థాయి సీఎం కప్ క్రీడలు జరుగుతాయని తహసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీఓ గిరిబాబు తెలిపారు. సోమవారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్‌పై మండల స్థాయి పీడీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కప్‌కు గ్రామీణ క్రీడాకారులు తక్షణమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ యం.గిరిబాబు, పీడీలు సీతారాంరెడ్డి, బ్రహ్మరెడ్డి, రేణుక, ప్రకాశ్, రాము, మట్టయ్య, శరత్‌బాబు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలను జయప్రదం చేయాలి

మునగాల: సీఎం కప్ క్రీడలను జయప్రదం చేయాలని మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు మునగాలలోని జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడలు జరుగుతాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు స్థానిక ఎంఈఓ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఎంఈఓ పి.వెంకటేశ్వర్లు, స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆజాంబాబా, పలు పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు జానీపాషా, కవిత, గంగాధర్, పాల్గొన్నారు.

పాలకవీడు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ గ్రామీణ క్రీడా పోటీలను సోమవారం తహసీల్దార్ కమలాకర్, ఎంపీడీఓ లక్ష్మి, ఎంఈఓ కాటయ్య ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన



రాయినిగూడెంలో డ్రమ్ సీడర్ పద్ధతిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

గరిడేపల్లి: ప్రతి రైతు తమ పంట పొలాల్లో భూసార పరీక్షలు చేసుకోవాలని మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు సూచించారు. సోమవారం మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా కేవీకే గడ్డిపల్లి ఆధ్వర్యంలో భూసార పరీక్షపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించడం వల్ల భూమి మొక్కలకు కావాల్సిన పోషకాలను అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థినులు అనిత, అన్మిషా, వర్షిత, అశ్విని, దీక్షిత, దివ్య, లావణ్య, నేహ పాల్గొన్నారు.

వరిలో మిషన్ ట్రాన్స్‌ప్లాంటిన్‌పై..

బీఎస్సీ అగ్రికల్చర్ మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు కేవీకే ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో మిషన్ ట్రాన్స్‌ప్లాంటిన్ ద్వారా భూమిలో ఎలా నాటు వేయాలో రైతులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థినులు చందన, భావనారెడ్డి, హర్షశ్రీ, అలియా బేగం, అలేఖ్య, వర్ష, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ పద్ధతిపై..

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గడ్డిపల్లి కేవీకే ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినులు సోమవారం మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో డ్రమ్ సీడర్ పద్ధతిలో వరిసాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రమ్ సీడర్ ద్వారా కూలీల ఖర్చును తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థినులు హర్షిణి, అర్చన, అనూష, జావలి, జశ్మిత, జోష్ణ, రైతులు గుండు అంజయ్య పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కోదాడ: క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



హుజూర్‌నగర్ : ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



నేరేడుచర్ల : కేక్ కట్ చేస్తున్న నాయకులు



పాలకవీడు : జాన్‌పహాడ్‌దర్గా వద్ద ..



మునగాల : కేక్ కట్ చేస్తున్న నాయకులు

సర్వ శిక్షా ఉద్యోగులకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు



చిలుకూరు : సర్వ శిక్షా ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

చిలుకూరు: తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఈఓ కార్యాలయం వద్ద సర్వ శిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరసన దీక్షకు సోమవారం ఉపాధ్యాయ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్వ శిక్షా ఉద్యోగులు తేజ, స్పందన, ఝన్సీరాణి, సుమలత, విజయనిర్మల, కవిత, రాధ, శ్రీధర్, నరసింహారావు పాల్గొన్నారు.

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నేరేడుచర్ల : సమగ్ర శిక్షా అభియాన్‌లో పని చేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని బీఆర్‌ఎస్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేరేడుచర్లలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఆయన మద్దుతు ప్రకటించి మాట్లాడారు. దీక్షలో సమగ్ర శిక్షాఉద్యోగులు ప్రతాప్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, పద్మ, నాగేందర్, నగేష్, శ్రీనివాస్, కోటమ్మ, విజయ, సబియా, భాస్కర్, బీఆర్‌ఎస్ నాయకులు జిలకర రామస్వామి, పల్లెపంగు నాగరాజు తదితరులు ఉన్నారు.

గరిడేపల్లి : సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష సోమవారం నాలుగో రోజుకు చేరింది. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సంపూర్ణ నిరసన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షురాలు వై.శైలజ మాట్లాడుతూ సూర్యాపేటలోని కలెక్టరేట్ ఎదుట మంగళవారం నిర్వహించే ఆందోళనకు సమగ్ర శిక్షా ఉద్యోగులందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్పీలు, సీఆర్టీలు, పీటీఐలు, ఐఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని మండల వనరుల కేంద్రంలో ఎస్‌ఎస్‌ఏ కాంట్రాక్ట్ ఉద్యోగుల శాంతియుత రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం వారికి మండల, జిల్లా ఉపాధ్యాయ సంఘ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ సైదా, ఎంఎన్‌ఓ బి శ్రీనివాసరెడ్డి, గారు, జీహెచ్‌ఎం పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలు కమ్యూనిస్టులతోనే సాధ్యం

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రజా పోరాటాలు కమ్యూనిస్టు పార్టీలతోనే సాధ్యమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. నల్లగొండలోని ఎన్‌జీ కాలేజీలో ఈనెల 30న నిర్వహించే ఆ పార్టీ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాన్ని సోమవారం ఆయన మండల పరిధిలోని వేపలసింగారంలో ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేసిన అనంతరం అయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శిముడెం ధనరాజ్‌రెడ్డి, గ్రామశాఖ కార్యదర్శి గుజ్జుల శంభిరెడ్డి, కామళ్ల ఆనంద్, జాన్, కాంతయ్య పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మేళ్లచెరువు: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ పరమేష్ అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని హేమ్లా తండాలోని కేజీబీవీలో ఆన్‌లైన్, మోసాలు, గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించారు. ఏలాంటి సమస్య ఎదురైనా 100కు కాల్ చేయాలని, దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఓ హరిత, పోలీస సిబ్బంది గోపి, మధుకర్‌రెడ్డి, కళా బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పిచ్చయ్య మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గూడెపు పిచ్చయ్య మృతి పార్టీకి తీరని లోటని డీసీఎంఎస్ డైరక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధి బూరుగడ్డలో అనారోగ్యంతో మృతిచెందిన పిచ్చయ్య భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి పోరు

మఠంపల్లి: గిరిజనుల సమస్యల పరిష్కారానికి గిరిజన శక్తి సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.మధునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మఠంపల్లిలో జరిగిన ఆసంఘం సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం సంఘం మఠంపల్లి మండల కమిటీకి నియామక ఉత్తర్వులు అందజేశారు. సమావేశంలో సంఘం నాయకులు ఈశ్వర్‌నాయక్, లచ్చిరాంనాయక్ ,జగన్‌నాయక్, నాగరాజు నాయక్, బాలాజీనాయక్, నరసింహనాయక్ ,కొండానాయక్, హరినాథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ మృతికి నివాళి

కోదాడరూరల్ : పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో ఆర్‌ఎంపీగా పనిచేస్తున్న రాయబారపు శ్రీనివాసరావు(55) సోమవారం హఠాన్మరణం చెందాడు. ఆయన మృతదేహాన్ని రూరల్ ఆర్‌ఎంపీ అసోసియేషన్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. వారిలో భూతం శ్రీనివాస్, సత్యం గౌడ్, పాలడుగు నాగరాజు,ఖాజా, శౌరి, శ్రీనివాసరెడ్డి, రహీమ్ తదితరులు ఉన్నారు.

యువత సన్మార్గంలో పయనించాలి

చిలుకూరు: యువత సన్మార్గంలో పయనించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆలోచన ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి నాగరాజు ఆకాంక్షించారు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం సాధించిన చిలుకూరు మండల పరిధిలోని ఆచార్యులగూడెం గ్రామానికి చెందిన అందె శ్రీనివాస్‌ను ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు తిరుపయ్య, చలిగంటి రాము, దశరధ, గణేష్, లింగయ్య, షఫీ, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

మునగాల: ఇందిరమ్మ ఇళ్ల కోసం చేసుకున్న దరఖాస్తులను సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ సూర్యనారాయణ పరిశీలించారు. మండలంలోని మునగాల, మాధవరం గ్రామపంచాయతీలలో కార్యదర్శులు సేకరించిన దరఖాస్తుదారుల వివరాలను మొబైల్ ద్వారా తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, మునగాల, మాధవరం గ్రామపంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, అక్షిత పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఐదు గొర్రెలు మృతి

మునగాల: మండలంలోని కొక్కిరేణి గ్రామంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేయగా ఐదు గొర్రెలు మృతిచెందాయి. కొక్కిరేణి గ్రామానికి చెందిన ఎల్లావుల రామలింగం ఆదివారం రాత్రి తన దొడ్డిలో గొర్రెల మందను తోలి ఇంట్లో నిద్రించాడు. అర్ధ రాత్రి సమయంలో కుక్కలు గొర్రెల మందపై దాడి చేయడంతో ఐదు గొర్రెలు మృతిచెందాయి. మరికొన్ని తీవ్రంగా గాయపడ్డాయి. సోమవారం ఉదయం రామలింగం దొడ్డి వద్దకు వెళ్లగా గొర్రెలు మృతిచెందినట్లు గుర్తించాడు. సుమారు రూ.70వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. గతంలో కూడా కుక్కలు గొర్రెలు, మేకలపై దాడి చేసి గాయపర్చాయని, రాత్రి వేళలో వీధుల్లో తిరిగే వారిపై కూడా కుక్కలు దాడి చేస్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.